కర్నూలు | నంద్యాల
వార్త
4 నవంబర్ , 2023 శనివారం పేజీలు 4

# జగనన్నకు చెబుదాం అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ చూపి త్వరితగతిన పరిష్కరించండి

**- జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య**

**దేవనకొండ,నవంబరు 3,ప్రభాతవార్త**
జగనన్నకు చెబుదాం అర్జీలపై ప్రత్యేక శ్రద్ద చూపి త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం నిర్వహణలో భాగంగా దేవనకొండ ఎంపిడిఓ కార్యాలయం నందు ఎంపిడిఓ గౌరీదేవి ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వచ్చిన వినతులను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య



స్వీకరించారు. ఈ సందర్బంగా జెసి నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం అర్జీలపై ప్రత్యేక శ్రద్ద పెట్టి ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండ ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా పరిష్కరించాలని సంబంధిత అధికారులను సూచించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలలో ఎక్కువ శాతం రెవెన్యూ,నీటి సమస్యలు,పారిశుద్ధ్యంపైన వచ్చాయని సంబంధిత శాఖల అధికారులు సంబంధిత అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రామ లక్ష్మి,జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి, డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి,వ్యవసాయ శాఖ జిల్లా అధికారి వరలక్ష్మి,డిఎంహెచ్ఓ రామ గిడ్డయ్య, డిఈఓ రంగారెడ్డి,దేవనకొండ తహశీల్దార్ వెంకటేష్ నాయక్, వ్యవసాయాధికారి సురేష్ బాబు, ఏపిఎం రమేష్,సిఐ ప్రవీణ్ కుమార్‌రెడ్డి,ఎస్ఐ భూపాలుడు,ఈఓపిఆర్ అండ్ ఆర్డి సూర్యనారాయణ,జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది సమస్యల..
# పరిష్కారమే లక్ష్యం

**- జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి**

**నంద్యాల క్రైం, నవంబరు 3 ప్రభాతవార్తః**
పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తు సమస్యల పరిష్కారానికి ప్రతే ్యక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పోలీస్ సిబ్బందికి గ్రీవెన్స్ డే నిర్వహించారు. జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లు అయా విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న 04 సిబ్బంది మీచ్యువల్ ట్రాన్స్ ఫర్లు, మెడికల్ గ్రౌండ్స్, రిక్వేస్టు ట్రాన్స్ ఫర్లు జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. సమస్యలు విన్న జిల్లా ఎస్పీ మీ సమస్యలకు తగిన పరిస్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్‌సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రతి శుక్రవారం నిర్వహించే పోలీస్ వేల్ఫేర్ డే కార్యక్రమంలో తమ సమస్యలను నిర్భయంగా తెలియజేసుకోవచ్చని తెలిపారు. విధి నిర్వహణలో సిబ్బంది సతమతపడకుండా సమస్యలను తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చేయడమే లక్ష్యమని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఐలు ఉన్నారు.




# ప్రభుత్వ ఆస్తులు.. కాపాడేది ఎవరు..!?

- పార్వతి కొండ కబ్జాలో అధికారం,ప్రతిపక్షం రెండూ తోడుదొంగలే..
- రెండు పార్టీలను సమన్వయం చేస్తున్న రెవెన్యూ అధికారులు
- సామాన్య ప్రజలకు న్యాయం జరిగేది ఎప్పుడు
- కాసులు ఇస్తే తహశీల్దార్ కార్యాలయంలో పని ఫినిష్..



**పత్తికొండ పట్టణ ప్రాంతంలో రోజుకు ఒకచోట ప్రభుత్వ ఆస్తులు కబ్జాలు చేస్తుంటే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు వారికి వత్తాసు పలుకుతున్నారు. కోట్లకొద్ది విలువ చేసే ప్రభుత్వ ఆస్తులను అధికార,ప్రతిపక్ష పార్టీల నాయకులు కలిస్తే ఎంత పెద్ద కొండనైనా,భూమినైనా కబ్జా చేయించవచ్చు. తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసే అధికారులు రెండు పార్టీలను సమన్వయం చేసుకుంటూ అందినకాటికి దోచుకుంటూ ముందుకు వెళ్తున్నారు. రెవెన్యూ అధికారులు,పాలకపక్షం నాయకులు,ప్రతిపక్ష నాయకులు కలిసి పార్వతికొండ కబ్జా చేశారని పత్తికొండ పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.**

● వివరాలు 2లో

**పత్తికొండ,నవంబరు 3,ప్రభాతవార్త :**
సెంటు స్థలం ఇల్లు లేని పేదప్రజలకు ప్రభుత్వం దగ్గరుండి పేదలకు పట్టాలు పంపిణీ చేసి గూడు ఏర్పాటు చేసేవిధంగా కాకుండ ప్రతిపక్షాలతో కలిసి ముందుకు వెళుతుండడంతో సామాన్యుడికి అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది. గత ఏడాదిలో పార్వతి కొండను అధికార పార్టీకి చెందిన నాయకులు కబ్జా చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం చలో పత్తికొండ పేరుతో ఇక్కడికి వచ్చి ధర్నాలు చేసిన సందర్బాలు ఉన్నాయి. ప్రతిపక్ష పార్టీలను కలుపుకోకుండ ప్రభుత్వ ఆస్తులు కబ్జా చేయలేము అనుకున్నారో ఏమో కానీ ఏకంగా ప్రతిపక్ష పార్టీ నాయకుడిని ముందుపెట్టి 80సెంట్ల పార్వతికొండ ప్రభుత్వ స్థలాన్ని చదును చేసి ప్లాట్లు వేసి అమ్ముకోవడానికి సిద్దమయ్యారు. పట్టణంలోని అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులను పేదప్రజలు పార్వతికొండను చదును చేశారని అక్కడ మాకు ఒక సెంటు స్థలం ఇప్పించమని అడిగితే ...

# వంతెన నిర్మించే ప్రదేశాన్ని..
# పరిశీలించిన అడిషనల్ డిజిపి

**కొత్తపల్లి,నవంబర్ 3,ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉన్న కృష్ణానది సమీపంలో నిర్మించే వంతెన ప్రదేశాన్ని పోలీసు శాఖ అదనపు డిజిపి మద్దిరెడ్డి ప్రతాప్ పరిశీలించారు. శుక్రవారం కొత్తపల్లి మండలంలోని సప్తనదుల సంగమేశ్వర క్షేత్రాన్ని సందర్శించి స్వామివారికి విశేష పూజలు చేశారు. అనంతరం కృష్ణానదిలో బోటు ద్వారా ఐకాన్ వంతెన నిర్మించే ప్రదేశాన్ని స్తానిక రెవెన్యూ అధికారులతో బోటులో తిరిగి సమాచారం తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రెండు రాష్ట్రాల మధ్య వంతెన నిర్మించే ఇరు ప్రాంతాలను బోటులో తిరుగుతు పరిశీలించానని పూర్తి సమాచారాన్ని ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డియస్పీ శ్రీనివాసరావు, సిఐ నాగభూషణ్, తహాసిల్దార్ చంద్రశేఖర్‌నాయక్, ఎస్సై హుశ్శేన్‌బాష తదితరులు పాల్గొన్నారు.



# మండుతున్న ఎండుమిర్చి ధరలు..!

**కర్నూలు అర్బన్, నవంబరు 3,.ప్రభాతవార్తః**
కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో రోజు రోజుకు పెరుగుతున్న ఎండుమిర్చి ధరలు అనూహ్యంగా శుక్రవారం గరిష్ట ధర రూ.24,185లు పలకడాన్ని అశ్చర్యాని కలిగించింది. ఇదిలా ఉండగా ఈమధ్యకాలంలో భారీగా పెరుగుతున్న ఉల్లిధరలు ఈరోజు రూ.4109లు పలికింది. కందులు కూడ గరిష్టంగా 11001 పలకడం కూడ అటు రైతులకు, ఆనందం కలిగించింది. సరుకులు అన్ని కూడ




నిలకడగా ఉన్నప్పటికి ఉల్లి మరియు ఎండుమిర్చి మాత్రం గత కొన్ని రోజుల నుంచి పైపైకి ఎగబాకుతుంది. ఈమధ్యకాలంలో ఉహించనంతగా గరిష్టధర పలకడం ఇదే ప్రధమమని రైతు సోదరులు మార్కెట్ అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో వర్షాలు పడనందుకు పంటదిగుబడి సరిగా లేనందున మార్కెట్‌కు సరుకు తక్కువగా రావడంతోటి ఎండుమిర్చికి మంచి ధర పలికిందని రైతుసోదరులు, అధికారులు పేర్కొంటున్నారు.

# ఎన్నికల సరళి సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళికలు : జిల్లా కలెక్టరు

**నంద్యాల, నవంబరు 3,.ప్రభాతవార్త ప్రతినిధిః**
వచ్చే సార్వత్రిక ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళికలు రూపొందించుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎస్పిలకు సూచించారు. శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అఫీసర్ ముఖేష్‌కుమార్ మీనా విడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్,, ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జేసి టి రాహుల్‌కుమా



రెడ్డి, అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు, డిఆర్వో పుల్లయ్య తదిరులు పాల్గొన్నారు. ఈసందర్బంగా ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. తప్పులు లేని ఓటర్ల జాబితా మార్గదర్శకాల మేరకు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, ఈవిఎం, ప్లానింగ్, పోలింగ్ సిబ్బంది, పోస్టల్ బ్యాలెట్ పేపర్, లా అండ్ ఆర్డర్, ఎన్నికల వ్యయం, పర్యవేక్షణ ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్ కౌంటింగ్ తదితర అంశాలపై క్రమపద్దతిలో ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రానున్నర సార్వత్రిక ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిపేందుకు పకడ్బంది ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి తెలిపారు. ఎన్నికల నిర్వహణకు మానవ వనరులు ఎన్నికల సామాగ్రి సమస్యాత్మక పోలింగ్‌స్టేషన్ల సంబంధించి మ్యాపింగ్ సి విజిల్ అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా కమ్యూనికేషన్ తదితర అంశాలను సమగ్రంగా వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారి సూచనలను పరిగణలోకి తీసుకొని ఎన్నికల కమిషన్‌కు ప్రతిపాదనలు పంపామన్నారు.

# తిక్కారెడ్డిని మూడవసారి ఓడిస్తా..!

**- దొంగ ఓట్లపై దృష్టిపెట్టండి : ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి**



**మంత్రాలయం,నవంబర్ 3,ప్రభాతవార్త:**
రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డిని మూడవసారి ఓడిస్తానని ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో వాలంటీర్లు, గృహ సారథులు,సర్పంచ్‌లు, ఎంపి టిసిలు, జడ్‌పిటిసిలకు ఏపికి జగనే ఎందుకు కావాలి అనేఅంశంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయడం లేదన్నారు.2004 సం.లో ఉన్న బాలనాగిరెడ్డిని చూస్తే టిడిపి నాయకులు తట్టుకోలేరన్నారు.నియోజకవర్గలంలోని ప్రజలందరూ బాగుండాలనే టిడిపి నాయకులపై ఎటువంటి కేసులు నమోదు చేయలేదన్నారు. చంద్రబాబు తప్పు చేసినందుకే స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో జైలుకు వెళ్ళినట్లు చెప్పారు.రాబోయే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. చంద్రబాబు హయాంలో ఋణమాఫీ చేస్తానని చేయలేదన్నారు.ముఖ్యమంత్రి జగన్ వల్లే మా కుటుంబంలో అందరికీ పదవులు దక్కాయన్నారు.ఈ నెల 9వ తారీఖు నుండి గ్రామాల్లో పర్యటిస్తామన్నారు.రాత్రి సమయంలో గ్రామంలో నిద్రించి మీరుపెట్టే అన్నంతిని మీతోపాటు కలిసి ఉంటామన్నారు.మొదటగా తిక్కారెడ్డి టిడిపి టికెట్ తెచ్చుకోవాలన్నారు.టిడిపి టికెట్‌కోసం అనేకమంది పోటీపడుతున్నట్లునాకు తెలిసిందన్నారు.అదేవిధంగా వైసిపి నాయకులు,కార్యకర్తలు దొంగఓట్లపై దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, కల్లుదేవకుంట సొసైటీ ఛైర్మెన్ రఘనాథ్‌రెడ్డి,మంత్రాలయం సర్పంచ్ భీమయ్య,కురువ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేషన్ రుణాలతో...
# బ్యాంకు ఖాతాలకు కీ..?

: గత ప్రభుత్వంలో ఇచ్చిన కార్పోరేషన్ రుణాలపై వేదింపులు
: గడువు ఇచ్చే అవకాశం.. మా చేతులో లేదు
: ఎస్‌బిఐ-2 బ్యాంకు మేనేజర్

**ఆత్మకూరు నవంబర్3,ప్రభాతవార్త:**
గత ప్రభుత్వంలో కార్పోరేషన్ రుణాలు మంజూరు చేసి వివిద రంగాల సామాజిక అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ రంగ బ్యాంకులలో రుణాలు మంజూరు చేశారు. ఈ రుణాలలో సబ్సీడి రూపంలో బ్యాంకు అధికారులకు డబ్బులు జమ అయిన్నప్పటికి మరి కొంత మంది కష్టజీవుల జీవితాలతో చలగాటం ఆడుతున్న బ్యాంకు అధికారుల ఇష్టారాజ్యలపై ఖాతాదారులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆత్మకూరు డివిజన్ పరిధిలో శుక్రవారం భారతీయ స్టేట్ బ్యాంకు -2లో పట్టణానికి చెందిన సుదర్శనమ్మ అనే మహిళ గత ఐదు సంవత్సరాల క్రితం ఎస్సీ కార్పోరేషన్ రుణాల క్రింద పాడి పరిశ్రమ రుణాని తీసుకున్నారు. అయితే బ్యాంకు అధికారులకు పోన్‌పే ద్వారా రూ.40వేలు చెల్లించడం జరిగిందని వాపోతున్నారు. బ్రాంచి మేనేజర్ స్థాయి అధికారులకు ప్రశ్నించగా నీవు తీసుకున్న రుణం గడువు 5ఏళ్ళు దాటి పోవడంతో విడతల వారిగా నీకు మరో అవకాశం ఇచ్చేదు లేదంటూ చెప్పారు. దీంతో ఆ మహిళ బ్యాంకర్ల తీరుపై కన్నీరుమున్నీరైయ్యారు. బ్యాంకర్ల దగ్గర తీసుకున్న అప్పును చెల్లించిన చెల్లించలేదని నా వ్యక్తిగత బా ్యంకు ఖాతాలకు లాక్‌వేయడం నీ ఇష్టారాజ్యమా అని బ్యాంకు అధికారులను ప్రశ్నించింది. ప్రస్తుతం బ్రాంచ్ మేనేజరును మరోసారి సంప్రదించగా మీరు తీసుకున్న లక్ష రూపాయాలలో రూ.40వేలు సబ్సీడి పోగా అందులో రూ.60వేలు బ్యాంకుకు చెల్లించకపోతే మీ అకౌంట్ లాక్ తీయడం కుదరదని తెల్చి చెప్పారు. దీంతో పిల్లల చదువులు రబి సాగుకు పంటలు వేసుకునేందుకు విత్తనాల కొరత, కుటుంబాల అవసరాల కొసం దాచుకున్న డబ్బు అంతా ఈ ఖాతాలోనే ఉండి పోవడంతో కుటుంబం అంతా చిన్నబిన్నమయ్యే పరిస్థితి నెలకొందని బాధితురాలు వాపోయింది. ఏదిఏమైన్నప్పటికి ప్రభుత్వ రంగ బ్యాంకులలో..

2లో

# 2024 లో కూడా జగన్‌ను సీఎం చేసుకోవాలి-ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి

గోనెగండ్ల నవంబరు 3 ప్రభాతవార్త
మండల కేంద్రమైన గోనెగండ్లలోని 3సచివాలయంలో ఐదవ రోజు గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో పేదల సంక్షమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన సాగిస్తున్నారని ఎమ్మిగనూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్ మోహన్‌రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోనెగండ్లలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం వారికి అందిస్తున్న పథకాలను,వాటి ద్వారా పొందిన అబ్ధిని వివరించారు.పెత్తందార కోసం టీడీపీ అధినేత చంద్రబాబు పనిచేస్తే



పేదల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని తెలిపారు.ఆయన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే అందుకు నిదర్శనమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నారని అన్నారు.రానున్న ఎన్నికల్లో మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు .గోనెగండ్లలో తాగునీటి సమస్యను తీర్చేందుకు ప్రభుత్వం రూ.2.50కోట్లు మంజూరు చేసిందని, ఆ పనులు ఇప్పటికే ప్రారంబమయ్యాయని తెలిపారు.పనులు పూర్తియితే ఇంటింటికి కొళాయి కనెక్షన్ ఇస్తారని తెలిపారు.అలాగే గ్రామంలో డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పారిశుద్య సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి సతీస్,వైఎస్సార్సీపీ నాయకులు మండల యూత్ అధ్యక్షుడు బందెనవాజ్,మారె ్కట్ యార్డు వైస్ ఛైర్మన్ మన్సూరు, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, యాసిన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరిమాతకు పూజలు

**బనగానపల్లెరూరల్, నవంబర్3, ప్రభాతవార్త:**
మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిమాత ఆలయ గర్భాలయంలో మరమ్మతుల కారణంగా అమ్మవారి బాలాలయాలన్ని ఏర్పాటు చేసిన విషయం విధితమే.ఇందులో భాగంగానే చెక్కతో తయారుచేసిన అమ్మవారి విగ్రహాన్ని ఆలయ కార్య నిర్వాహణాధికారి విఎల్ఎన్ రామానుజన్, ఆలయాల పర్యవేక్షణాధికారి



హరిచంద్రారెడ్డి,జిల్లా అధికారి బి.సుధాకర్‌రెడ్డి,మద్దిలేటిస్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పాండురంగారెడ్డి,కర్నూలు ఈసీల ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ గావించారు.ఈ మేరకు అమ్మవారికి అనుజ్ఞ,గణపతి పూజ,యాగసంకల్పం,మహాశాంతి,ప్రాయశ్చిత హోమం, వాస్తు, చండీహోమం, దేవి మూలవస్త్ర పంచసూక్త హోమం, పూర్ణాహుతి, కళాపాకార్షం,బాలాలయ ప్రతిష్ఠ వంటి వివిధ పూజా కార్యక్రమాలను, హోమాలను నిర్వహించారు.అలాగే హోమంలో వినియోగించే పూజా సామాగ్రిని ఆలయ ఈవో విఎల్ఎన్ రామానుజన్‌తోపాటు ఇతరులు వారి శిరస్సు పై ఉంచుకుని ఆలయ ప్రాంగణం చుట్టు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి సమర్పించారు.అనంతరం అమ్మవారి బాలాలయ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు,కుంకుమార్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో విఎల్ఎన్ రామానుజన్ మాట్లాడుతూ అమ్మవారి గర్భాలయంలో మరమ్మతుల కారణంగా నాలుగు నెలలపాటు భక్తులకు అమ్మవారి మూలవిరాట్ దర్శనాలు నిలిపివేయడం జరిగిందని ఆ స్థానంలో వేదపండితుల సూచనల మేరకు అమ్మవారి బాలాలయం ఏర్పాటుచేసి శ్రీ చౌడేశ్వరిదేవి ప్రతిరూపమైన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఇప్పటి నుంచి బాలాలయ అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని ఆయన తెలిపారు.అలాగే శుక్రవారం సందర్భంగా శ్రీ చౌడేశ్వరిదేవికి పల్లకిసేవ ఆలయ ఈవో రామానుజన్,అర్చకులతోపాటు భక్తులు వైభవంగా పల్లకిసేవ నిర్వహించారు. ఈ మేరకు అమ్మవారి ఉత్సవమూర్తిని అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బస్సుయాత్రను విజయవంతం చేయండి

**ఆళ్లగడ్డ, నవంబరు 3,.ప్రభాతవార్త ప్రతినిధిః**
ఈనెల 7న ఆళ్లగడ్డ పట్టణంలో జరిగే సామాజిక సాధికార బస్సుయాత్ర బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే గంగుల నాని కార్యాలయ అవరణలో ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జెల రాఘవేం ద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఉమ్మడి జిల్లాల రీజినల్ కో-ఆర్డినేటర్, కడప జిల్లా పరిషత్ ఛైర్మన్ అకేపాటి అమర్నాథ్‌రెడ్డి, ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిశీలకులు పోరెడ్డి నరసింహారెడ్డి, జేసిఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ షేక్‌బాబులాల్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సాధికార బస్సుయాత్ర చాలముఖ్యమైందని ఈయాత్ర ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరు టివిల్లో చూశారన్నారు. మొట్టమొదటగా నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం నుండి బస్సుయాత్ర ప్రారంభం అవుతుందని ఈయాత్రకు వేలాదిగా ప్రజలు తరవచ్చి సభను జయప్రదం చేయాలన్నారు. ఈబస్సుయాత్రను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతికార్యకర్త భూజాన వేసుకొని ఉందన్నారు. గతంతో జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రను అందరం కలిసి కట్టుగా విజయవంతం చేశామని ఆయన ముఖ్యమంత్రి అయిన తరువాత ఆళ్లగడ్డకు రావడం జరిగిందని అందరి సహకారంతో ప్రతిసభను విజయవంతం చేశామన్నారు.మనప్రాంతం వ్యవసాయం కలిగిన ప్రాంతం కాబట్టి రైతులు వర్షాలు లేక



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈనాలుగు రోజులు అందరు పనులు పక్కన పెట్టి యాత్రకు తోడ్పాటు అందించాలన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలకు పెద్ద ఎత్తున పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం 6 మేజర్ పంచాయితీలకు, 6 ఎస్సీ మహిళలకు పదవులు ఇచ్చామని అలాగే నియోజకవర్గం నుంచి ఒక మైనార్టీ మహిళను స్టేట్ అయిల్ కార్పొరేషన్ చైర ్మన్ ఇలాగు ప్రతి వర్గానికి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో న్యాయం జరిగిందన్నారు. ఈబస్సుయాత్ర 7న సాయంత్రం 4 గంటల నుండి పట్టణంలో నాలుగు రోడ్ల సెంటర్‌లో ప్రారంభం అవుతుందని ఎస్సీ, ఎస్టీ, బిసి, రాష్ట్ర మైనార్టీ మంత్రులు యాత్రలో పాలొ ్గంటారన్నారు. నాలుగురోడ్ల సెంటర్‌లో భారీ ఎత్తున మీటింగ్ ఏర్పాటు చేశామని అందుకు అందరి సహకారం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ఎంపీపీలు, సర్పంచ్‌లు, జడ్పీటిసిలు, వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని పట్టణంలో..
# భారీ సెక్స్ రాకెట్..!

- 8 మంది విటులు, ఇద్దరు నిర్వాహకులు....
- కొంతమంది అమ్మాయిలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**ఆదోనిటౌన్,నవంబర్03, ప్రభాతవార్త;**
ఆదోని పట్టణంలోని త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని భారీ సెక్స్ రాకెట్ నిర్వహిస్తున్న వారిపై త్రీటౌన్ పోలీసులు దాడులు చేసినట్లు సమాచారం. 8 మంది విటులను, ఇద్దరు నిర్వాహకులు, కొంతమంది కాలేజీ అమ్మాయిలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. అయితే అమ్మాయిలు ఇతర రాష్ట్రాల నుంచి పిలిపించి భారీ సెక్స్ రాకెట్ నడుపుతున్నారన్న సమాచారం మేరకు త్రీటౌన్ పోలీసులు దాడులు చేసినట్లు తెలిసింది. ఇద్దరు నిర్వాహకులను విచారణ చేపట్టగా కర్నూలు కూడా సెక్స్ రాకెట్ నిర్వహిస్తున్నట్లు తెలపడంతో కర్నూలులో కూడా దాడులు చేసి మరికొంతమందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. కలకత్తా, బెంగళూరు, ధర్మవరం, హైదరాబాద్ తదితర రాష్ట్రాల నుంచి అమ్మాయిలను పిలిపించి సెక్స్ రాకెట్ నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం పది మందిని అదుపులోకి తీసుకున్నట్లు, ఇద్దరు నిర్వాహకులతో ఫోన్ ద్వారా కూడా ఎక్కడికి కావాలంటే అక్కడికి అమ్మాయిలను పంపించేవిధంగా ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై త్రీటౌన్ సీఐ నరసింహారాజు దృష్టికి తీసుకెళ్లగా విచారణ చేస్తున్నామని, శనివారం మీడియాకు చూపించి వివరాలను వెల్లడిస్తామని తెలియజేశారు.

## చీడపీడల నివారణతోనే నాణ్యమైన దిగుబడులు

**కర్నూలు మున్సిపల్, నవంబరు 3, . ప్రభాతవార్త:** మిరపలో ప్రాథమిక దశలోనే చీడపీడలను నిర్మూలిస్తే నాణ్యమైన దిగుబడులు సాధ్యమని అలాంటి రైతులు పంట ఉత్పత్తులను పొందడానికి "రషిన్ బన్" సమర్థవంతంగా పనిచేస్తుందని జీవిఎల్ మేనేజింగ్ డైరెక్టరు బలరాంసింగ్ యాదవ్ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మిరపసాగుచేసిన రైతులు అధికశాతం తెగుళ్ళబెడదను ఎదుర్కోవడం సర్వసాధారణంగా మారిందన్నారు. వాటిని ప్రాథమిక దశలోనే నివారించడం ద్వారానే రైతులకు అనుకున్నస్థాయిలో నాణ్యమైన పంట దిగుబడులు సాధించగలరని అధికారులు, నిపుణులు సూచిస్తున్నట్లు వెల్లడించారు. నిస్సాన్ కెమికల్ కార్పొరేషన్ కనుగొన్న అభివృద్ధిచేసిన పెటెంట్ కెమిస్ట్రీతో పుష్పించేదశలోనే మిరప పంటను సంరక్షించుకోవడానికి వీలుగా గోద్రేజ్ అగ్రోవెట్ సహకారంతో "రషిన్ బన్" మార్కెట్లో విడుదల చేసిందని సూచించారు. పుష్పించే దశ మిరప విస్తృత శ్రేణి తెగుళ్ళకు ఒకేదెబ్బతో నాశనం చేసే శక్తి రషిన్‌బన్ సొంతమన్నారు. భారతీయ మార్కెట్‌కు అనుగుణంగా పరిష్కారాలను ముందుకు తీసుకురావడమే తమ లక్ష్యమని గోద్రేజ్ అగ్రోవెట్ క్రాఫ్ట్ ప్రొటెక్షన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు బుర్జిస్ గోద్రేజ్ తెలిపారు. మిరపలో సరైన సమయంలో పోషకాలు అందించేందుకు వీలుగా అడుగులు వేయాలన్నారు. తెగుళ్ళ నియంత్రణలో రషిన్‌బన్ సమర్థతను గోద్రేజ్ అగ్రోవెట్ క్రాఫ్ట్ ప్రొటెక్షన్ బిజినెస్ సిఇవో రాజన్ ఎన్‌కే పూర్తిస్థాయిలో వివరించారు.

## వేగవంతంగా అత్యంత ప్రాధాన్యత రహదారుల నిర్మాణం

**బండిఆత్మకూరు, నవంబరు 3, . ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో రూ.17 కోట్లతో అత్యంత ప్రాధాన్యత గల రహదారులు నిర్మాణం చేపడుతున్నామని పంచాయితీరాజ్ ఈఈ రాంమోహన్ తెలిపారు. శుక్రవారం మండలంలోని లింగాపురం,నారాయణపురం మధ్య జరుగుతున్న బిటిరోడ్డు పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఈఈ రాంమోహన్ మాట్లాడుతూ అత్యంత ప్రాధాన్య రహదారుల నిర్మాణంలో భాగంగా బండిఆత్మకూరు మండలంలోని నంద్యాల-ఆత్మకూరు ప్రధాన రహదారి నుంచి పరమటూరు మీదుగా నంద్యాల-పెసరవాయి రహదారి వరకు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. రహదారి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే పెసరవాయి నుంచి రేగడగుడూరు వరకు వండ్ల రామాపురం నుంచి కొట్టాల చెరువు, ముస్టిపల్లె నుంచి పెద్ద అనంతపురం, గాజులపల్లె నుంచి బస్సాపురం వరకు అత్యంత ప్రాధాన్యత గల రహదారులుగా గుర్తించి రోడ్డు నిర్మాణం కోసం చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం నంద్యాల జిల్లావ్యాప్తంగా ప్రాధాన్యత భవన నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. వీటిలో గ్రామ సచివాలయాలు 361 గాను, 236 సచివాలయాల నిర్మాణం పూర్తి అయ్యాయని మిగిలిన వాటిలో ఈనెల 5 నాటికి 29 భవనాలు పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. 168 విలేజ్ హెల్త్‌క్లినిక్‌లకు గాను 72 పూర్తి అయ్యాయని మిగిలినవి ఈనెల 5 నాటికి పూర్తి అవుతాయన్నారు. 282 అర్‌బికేలకు గాను 155 అర్‌బికేలు పూర్తి అయ్యాయని ఈనెల 5 నాటికి 33 పూర్తి అవుతాయన్నారు. అంతేకాకుండా వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న అత్యంత ప్రాధాన్య కార్యాలయాలు నిర్మాణాలు పూర్తిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. ఈయన వెంట డిఈ వెంకటరెడ్డి, ఎఈ వెంకటయ్యలతో పాటు కాంట్రాక్టరు చక్రపాణిలు ఉన్నారు. ఈకార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంటు ప్రశాంత్, మీసాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిలో వున్న స్వార్థమే నేటి అవినీతి కారణం

-బ్యాంకు సిబ్బందికి విజిలెన్స్‌పై అవగాహన సదస్సు



**నంద్యాల విద్య, నవంబరు 3, . ప్రభాతవార్త:** వ్యక్తిలో ఉన్న స్వార్థమే నేటి అవినీతికి దారితీస్తుందని దాన్ని తగ్గించడంలో మనందరి బాధ్యత ఉందని రేపటి అవినీతిలేని భవిష్యత్తుకు మార్గం కావాలని రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.రామకృష్ణారెడ్డి, యూనియన్ బ్యాంకు అధికారి నరసింహారావు, విజిలెన్స్ అఫీసర్ రాజశేఖర్‌లు పేర్కొన్నారు. శుక్రవారం రామకృష్ణ కళాశాలల యందు యూనియన్ బ్యాంకు సిబ్బందికి విజిలెన్స్‌పై వగాహన సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే విద్యార్థులకు అవినీతి తప్పు అనే మార్గం బోధించాలని నేడు అవినీతిని గుర్తించి కట్టడి చేయాల్సిన యాజమాన్యం అవినీతికి పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. నేటి సమాజం గాంధీ చెప్పిన సత్యం, అహింసల వైపు కాకుండా అవినీతివైపు దారితీస్తుందని దీని వల్ల సమాజం ఎటువైపు పోతుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య, బ్యాంకు రవీంద్రకుమార్‌లు మాట్లాడారు. దేశ అభివృద్ధికి మనం కూడ కారణం కావాలన్నారు. ప్రపంచంలో అవినీతిపై జరిగిన పలు సర్వేల్లో భారతదేశంలో 80వ స్థానంలో ఉందని పేర్కొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు అవినీతిపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. మొదటిస్థానంలో మదువాణి, రెండవస్థానంలో ప్రణిత, మూడవస్థానంలో సుజాత రెడ్డిలు నిలిచారు. వీరికి ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు రాష్ట్ర ప్రజల హక్కు

:- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేష్



**ఆలూరు,నవంబరు 3,ప్రభాతవార్త :** విశాఖ ఉక్కు రాష్ట్ర ప్రజల హక్కు అని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షబ్బీర్‌లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని రాఘవేంద్ర డిగ్రీ కళాశాలలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆద్వర్యంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మైనా అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షబ్బీర్‌లు మాట్లాడుతూ విశాఖ ఉక్కు నిర్మాణం కొరకు అనేక త్యాగాలతో విద్యార్థి యువజన నాయకులు 32మంది ప్రాణత్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం నవంబరు 8నాటికి 1000రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడంతో పాటు ఈనెల 8న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. ప్రత్యక్షంగా,పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధినిస్తున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పోరాడిన అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్నివర్గాల ప్రజలను ఐక్యం చేస్తామన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటైతే లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఇవ్వకపోయినా నూతన పరిశ్రమలు ఏర్పాటు వంటి విభజన హామీలు అన్నింటిపై నిర్లక్ష్యం చేస్తూ రాష్ట్రంలోని బిజెపి నేతలు మోడీని ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు గోవర్ధన్,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు పోతురాజు,మండల ఉపాధ్యక్షులు గిరిమూర్తి,హరికృష్ణ,మండల సహాయ కార్యదర్శి మహేష్,బసవరాజు,పరమేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరంగ,మండల కార్యదర్శి మోహన్ నాయక్,అధ్యక్షుడు దుర్గా ప్రసాద్ తదితరులున్నారు.

## ఆర్థికశాస్త్రానికి అమర్త్యసేన్ చేసిన సేవలను దేశం మరిచిపోదు

-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఫజులుర్ రహమాన్



**కర్నూలు విద్య, నవంబరు 3, ప్రభాతవార్త:** ఆర్థికశాస్త్రంలో అమర్త్యసేన్ చేసిన సేవలను మరిచిపోదని వైస్ ఛాను ్సలర్ ప్రొఫెసర్ పి ఫజులుర్ రహమాన్ అన్నారు. శుక్రవారం స్థానిక డాక్టర్ అబ్దుల్ హాక్ ఉర్దు యూనివర్శిటిలో ఎకనామిక్స్ శాఖ మరియు మానవశక్తి పరిశోధన కేంద్రం సంయుక్తంగా నోబెల్ అవార్డు గ్రహీత అమర్త్యసేన్ జన్మదినాన్ని పురస్కరిం చుకొని ఎకనామిక్స్‌డే ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ అమర్త్యసేన్ భారతీయ తత్త్వ శా స్త్రవేత్తగా గర్వించదగ్గ విషయమన్నారు. కరువు మానవ అభివృద్ధి సిద్ధాంతం, సంక్షేమ ఆర్థికశాస్త్రం పేదరికంనకు కారణములు పొలిటికల్ లిబరిజంలో చేసిన విశేష కృషికి 1998లో ఆయన నోబెల్ బహుమతి లభించిందన్నారు. సంక్షేమ రంగంలో అమర్త్యసేన్ చేసిన విశేష కృషి నేటి యువతరానికి ఆదర్శం అన్నారు. అనంతరం ఎంఎ ఎకనామిక్స్, ఎంబిఏ కోర్సుల్లో ఉత్తమ మార్కులు సాధించిన నసీమ, నస్రీన్, అక్షయ రాణి లకు విసి ప్రొఫెసర్ ఫజులుర్ రమమాన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు, మానవశక్తి పరిశోధన కేంద్రపరిశోధకులు ప్రొఫెసర్ మన్సుర్ రహమాన్ జ్ఞాపిక, ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ అక్తర్ బాను, డాక్టర్ మహాబూబ్ బాష, డాక్టరు వెంకటప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్పోరేషన్ రుణాలతో... బ్యాంకు ఖాతాలకు కీ..?

**(తరువాయి)** లక్షలో రుణాలు తీసుకోని మొండి బకాయిలుగా ఉన్న పారిశ్రామిక వేత్తలను, ప్రముఖ రాజకీయ వేత్తలను అడిగే అధికారం బ్యాంకర్లకు లేనప్పటికి సామాన్య జీవితాలు కొనసాగిస్తూ పేద ప్రజల ఆర్థిక వ్యవస్థపై దెబ్బతీసే విదంగా బ్యాంకర్లు వ్యవహరిస్తున్నారని ఆత్మకూరు పట్టణంలో జోరుగా చర్చకొనసాగుతుంది.

**ఈ విషయంపై ఎస్‌బిఐ-2 బ్రాంచ్ మేనేజర్ లక్ష్మినారాయణను ప్రభాతవార్త వివరణ కోరగా...** బ్యాంకులో ఎంతో మంది రుణాలు తీసుకోని సరైన సమయంలో చెల్లించకపోవడంతో రుణాలు పెండింగ్‌లో నిలచిపోయాయని గుర్తు చేశారు. ప్రస్తుతం సుదర్శనమ్మ కార్పోరేషన్ రుణం తీసుకోవడంతో అప్పు చెల్లించాలని అంతర్జాలంలో ఆమె ఖాతాకు లాక్‌వేయడం జరిగిందని వివరించారు. 100మందిలో 10మందిని మాత్రమే రుణాలు చెల్లించారే తప్పా మిగతవారు వివిధ కార్పోరేషన్‌ల ద్వారా తీసుకున్న రుణాలను చెల్లించలేదని వివరించారు.

## 8న విద్యా సంస్థలు బంద్ జయప్రదం చేయండి



**నందికొట్కూరు,నవంబర్ 3,ప్రభాతవార్త:** కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకై, విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకై ఈ నెల 8వ తేదీన చేపట్టిన విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఎం.శ్రీనువాసులు, ఎస్ఎఫ్ఐ నంద్యాల జిల్లా అధ్యక్షుడు దక్క కుమార్, ఏఐఎస్ఎ జిల్లా నాయకులు రంగస్వామి, పిడియస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు మద్రిస్వామి బంద్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతు కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టాలని గత దశాబ్దంలుగా జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్న ప్రభుత్వాలు మాత్రం శిలాఫలకాలకే పరిమితమయ్యాయని వారు తెలిపారు. బ్రాహ్మని ఉక్కు పరిశ్రమ పేరుతో భారీ పరిశ్రమకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వం తరువాత వచ్చిన ప్రభుత్వాలు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శంకుస్థానలు, నిర్మాణం పూర్తి చేస్తామని హామీలు ఇస్తూన్నాయే కాని ఆచరణలో జరగడంలేదనాన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజకీయాల కోసం కార్పొరేట్ శక్తుల కోసం ఉక్కును బలి చేస్తున్నదని వీటిని తిప్పి కొట్టేందుకు చేపట్టిన 8న రాష్ట్ర వ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా నాఆయకులు నవీన్, హరివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## హలో మాదిగ చలో హైదరాబాద్ మాదిగ విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలి



**హొళగుంద,నవంబరు 3,ప్రభాతవార్త :** హలో మాదిగ-చలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు హెబ్బటం పక్కీరప్ప,మండల అధ్యక్షులు గోవర్ధన్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో గ్రామంలో గడప గడపకు వెళ్లి చలో మాదిగ విశ్వరూప మహాసభ కరపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 11న జరిగే విశ్వరూప మహాసభకు ఇంటికి తాళం వేసి ప్రతిఒక్కరు కావాలని కోరారు. రాబోయే రోజుల్లో మాదిగల సత్తా ఏమిటో చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బజారప్ప,ఖాదర్,శేషగిరి,హుస్సే న్,ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షులు రుద్రప్ప,రాముడు తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి



**బనగానపల్లె,నవంబర్3,ప్రభాతవార్త:** జిల్లా వ్యవసాయాధికారి డాక్టర్ టి.మోహన్ రావు శు క్రవారం బనగానపల్లె మండలంలోని పలు గ్రామాల్లో వర్షాభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. నందవరం గ్రామంలో జాయింట్ కలెక్టర్ రామ్‌కుమార్‌రెడ్డితో కలిసి జరిగిన రైతుసదస్సు కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రావు,మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డిలతో కలిసి మండలంలోని పాతపాడు,పసుపల మరియు చిన్నరాజుపాలెం గ్రామాలను సందర్శించారు.అక్కడ వర్షాభావ పరిస్థితుల వల్ల ఎండిన పంటలను పొలాల్లోకి వెళ్లి స్వయంగా పరిశీలించారు.పసుపల గ్రామ పంచాయతీ పరిధిలో పత్తి,మొక్కజొన్న,కంది పంటలను ఆయన పరిశీలించారు.అలాగే చిన్నరాజుపాలెం,పాతపాడు గ్రామాల్లో కంది మరియు మొక్కజొన్న పంటలను పరిశీలించారు.కరువు మండలంగా ప్రకటించిన నేపథ్యంలో రైతులతో జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రావు మాట్లాడుతూ పంటలను కాపాడుకోవాలని ప్రస్తుత పరిస్థితుల పై ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారున.వ్యవసాయధికారి మోహన్‌నావు వెంట మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి,వారి సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దేశాయి తాండలో మంచినీటి సమస్యను పరిష్కరించాలి

**తుగ్గలి,నవంబరు 3,ప్రభాతవార్త :** తుగ్గలి మండలం జొన్నగిరిలోని దేశాయి తాండలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు అన్నారు. శుక్రవారం సచివాలయం-1లోని పంచాయతీ సెక్రటరీ గోపాల్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాయి తాండలో గత ఏడాది నుండి నీటిసమస్య ప్రజలను వెంటాడుతోందన్నారు. తాగునీటి కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి పలుమార్లు ఆందోళనలు,ధర్నాలు కూడా చేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ అధికార పార్టీ నాయకులకు మాత్రం చీమకుట్టినట్లు కూడా లేదని ఆయన మండిపడ్డారు. పేరుకు మాత్రం జొన్నగిరి ఎమ్మెల్యే దత్తత గ్రామం,ఎమ్మెల్యే దత్తత గ్రామంలోనే నీటి సమస్య పరిష్కారం కాలేనప్పుడు నియోజకవర్గంలోని సమస్యలు ఎలా ఉంటాయో దీన్ని బట్టి చూస్తే అర్థమవుతుందన్నారు. సిపిఎం పార్టీ తరుపున ప్రజల సమస్యలపై పోరాడుతూ తాగునీటి సమస్య కోసం సచివాలయాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు దేశాయి తాండలో తాగునీటి సమస్యను పరిష్కారం చూపండని ఆయా కాలనీవాసులు వినతిని ఇవ్వడానికి వెళితే పోలీసులు వినతిని ఇవ్వకుండ చేశారంటూ మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం ప్రతి గ్రామంలో తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని ఒక్కపక్క చెబుతున్నప్పటికీ దేశాయి తాండలోని పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయన్నారు. ఇప్పటికైనా పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ చొరవ తీసుకుని దత్తత గ్రామమైన జొన్నగిరిలోని దేశాయి తాండలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేష్,నాగరాజు,సూరి,రవి, దేశాయి తాండా కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా చల్లా భగీరథరెడ్డి వర్ధంతి

- నివాళులర్పించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**అవుకు, నవంబర్3,ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని చల్లా ఫామ్‌హౌస్ నందు స్వర్గీయ చల్లా భగీరథరెడ్డి మొదటి వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించా రు.ఈ సందర్భంగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చల్లా భగీరథరెడ్డి చిత్రపటానికి పూలమాల లువేసి ఘననివాళులర్పించారు. అనంతరం చల్లా రామకృష్ణారెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ చల్లా రామకృష్ణారెడ్డి అంటేనే ఒక లెజెండ్ అని అలాంటి వ్యక్తి మనమధ్య లేకపోయిన కొంతకాలానికే ఆయన తనయుడు చల్లా భగీరథరెడ్డి కూడా ఒక ప్రత్యేక శైలిని ఏర్పరుచుకున్నారు.చల్లా భగీరథరెడ్డి కూడా మనమధ్య లేకపోవడం తీరనిలోటని ఆయన తెలియజేశారు. చల్లా కుటుంబం అంటేనే ప్రజాసేవకు అంకితమని అలాంటి కుటుంబానికి ప్రజలు ఎల్లప్పుడు వెంట ఉంటారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అవుకు ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి,జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి,అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,గోపాల్‌రెడ్డి,దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి,వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జయచంద్రారెడ్డి,చల్లా చరణ్‌రెడ్డి,చల్లా విక్రాంత్‌రెడ్డి,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు కొల్లు రవీంద్రల పై తప్పుడు కేసు దారుణం



**చాగలమర్రి, నవంబర్3, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పై తప్పుడు కేసులు నమోదు చేయడం అత్యంత దారుణమని నంద్యాల జిల్లా బీసీసెల్ స్పోక్‌పర్సన్ సల్ల నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం చాగలమర్రి పట్టణంలోని సల్ల నాగరాజు నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలుగా నాసిరకమైన కల్తీ మద్యం అమ్ముతు లక్షల కోట్లు దోచుకుంటున్న ప్రభుత్వం చంద్రబాబు హయాంలో మద్యం కుంభకోణం జరిగిందంటూ కేసు పెట్టడం దుర్మార్గమన్నారు.చంద్రబాబు,కొల్లు రవీంద్రల పై తప్పుడు కేసులు నమోదు చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు.వరుసగా చంద్రబాబ పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేస్తే క్యాడర్ దెబ్బతింటుంది అనుకోవడం వారి మూర్ఖత్వమన్నారు.కేసులు పెట్టి పైశాచికానందం పొందుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని సూచించారు.కేసులు పెట్టడం వల్ల నాయకులు,కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పనిచేస్తారే తప్ప ఎక్కడ వెన్ను తిరిగే పరిస్థితిలేదని చెప్పారు.ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ నాయకులు లక్ష్మినారాయణ గౌడ్,రామతీర్థం,దూదేకుల మహబూబ్ బాషా,బాలదస్తగిరి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సామర్థ్య సర్వే పరీక్ష తనిఖి

--ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో 3,6,9 తరగతుల విద్యార్థులు పరీక్షకు హాజరు..



**వెల్దుర్తి,నవంబర్3,ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్టేట్ ఎడ్యుకేషన్ ఎచీవ్‌మెంట్ సర్వే-2023 (ఎస్ఈఏఎస్) నిర్వహలో భాగంగా వెల్దుర్తి మండలంలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో 3,6,9తరగతుల విద్యార్థులు సామర్థ్య సర్వే పరీక్షకు హాజరై వ్రాసారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారిణి(ఎంఇఒ) ఇందిర శుక్రవారం మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని శర్మాస్ యుపి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు.విద్యార్థుల వద్దకు చేరుకొని పరీక్ష రాస్తున్న తీరును పరిశీలించారు.విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ పరీక్ష ఎలా రాస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాఠశాల పరిసరాల్లో ఉన్న మరుగుదొడ్లను,త్రాగునీటి కొళాయిలను,ఆటవస్తువులను ఆమె పరిశీలించారు.పాఠశాలలో మౌలికవసతులు ఏర్పాటుచేయడంపై ఎంఇఒ సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం పాఠశాల రికార్డులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభ్యసన ఫలితాలను అంచనా వేసేందుకు,విద్యార్థులకు తెలుగు,ఆంగ్లం,గణితంపై ఉన్న పరిజ్ఞానాన్ని వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పరీక్షను ఓఎంఆర్ షీట్స్ విధానంలో నిర్వహిస్తుందన్నారు.విద్యార్థుల పట్ల సున్నితంగా వ్యవహరించాలని ఆమె పాఠశాల నిర్వాహకులకు,ఉపాధ్యాయులకు సూచించారు.వెల్దుర్తిలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాలను సైతం ఆమె తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో శర్మాస్ యుపి పాఠశాల కరస్పాండెంట్ రంగమణి మేడం,శిల్ప,దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## రెండోరోజు కొనసాగిన న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు



**పత్తికొండ,నవంబరు 3,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ అనాలోచితంగా పెంచిన రూ.20ల వెల్ఫేర్ స్టాంపును తక్షణమే రద్దు చేయాలని పత్తికొండ బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో స్థానిక నాలుగు స్థంబాల దగ్గర ప్రధాన రహదారిలో చేస్తున్న రిలేనిరాహార దీక్షలు శుక్రవారం రెండోరోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షకు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి రంగస్వామి అధ్యక్షత వహించారు. ఈ దీక్షనుద్దేశించి సీనియర్ న్యాయవాదులు పి ఎల్లారెడ్డి,మై రాముడు,ఎ సత్యనారాయణలు మాట్లాడుతూ ఏపి బార్ కౌన్సిల్ అనాలోచిత నిర్ణయం వలన గత నెల 5వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. ఇప్పటికే రూ.100లు వెల్ఫేర్ స్టాంప్ ఉందని అదనంగా మరో రూ.20లు వెల్ఫేర్ స్టాంపును తీసుకురావడం చాలా దుర్మార్గమన్నారు. బార్ కౌన్సిల్ ఈ అనాలోచిన నిర్ణయం వలన పరోక్షంగా భారం కక్షిదారులపై పడుతుందన్నారు. తక్షణమే రూ.20ల వెల్ఫేర్ స్టాంపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే న్యాయవాదులకు రక్షణ లేదని న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టి న్యాయవాదుల రక్షణ చట్టంను అమలు చేయాలన్నారు. 35సం॥లు దాటిన న్యాయవాదులు రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది ఉన్నారని వారికి వెల్ఫేర్ ఫండ్ అవకాశం లేకుండ పోయిందని వారికి కూడా అవకాశం కల్పించాలని కోరారు. ఈ రిలే నిరాహార దీక్షలు రెండ్రోజుల పాటు కొనసాగుతాయన్నారు. రెండోరోజు రిలే నిరాహార దీటల్లో ఎన్ కృష్ణయ్య,రమేష్‌బాబు,మహేష్,కాశీ విశ్వనాథ్,అశోక్ కుమార్,రఘుశేఖర్,రామన్నగౌడ్,సూరజ్ నబీ,హరికృష్ణ,శ్రీనివాసరెడ్డి,సంజన్న, నరసింహులు,మధు,రవితేజలు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్,జూనియర్ న్యాయవాదులు గోపాల్‌రెడ్డి,చంద్రమోహన్‌గౌడ్,హల్తెన్న, ఈరన్న,మల్లికార్జున, నాగభూషణంరెడ్డి,బాలభాషా,దామోదర్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## మండల సమగ్ర అభివృద్ధికై తక్షణ చర్యలు చేపట్టండి

:- జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యకి సిపిఐ బృందం వినతి



**దేవనకొండ,నవంబరు 3,ప్రభాతవార్త :** జిల్లాలో అత్యంత వెనుకబడిన మండలంగా ఉన్న దేవనకొండ మండల సమగ్ర అభివృద్ధి పట్ల తక్షణ చర్యలు చేపట్టాలని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి నరసారావు తెలిపారు. శుక్రవారం దేవనకొండలో చేపట్టిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యకి మండల సిపిఐ ప్రతినిధి బృందం వినతిపత్రం అందించి మండలంలోని పలు సమస్యలను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రధాన సమస్యలు విద్య,వైద్యం,ఉపాధి తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పాలకులు మారిన ప్రజల తలరాతలు నేటికీ మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కరువు నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా కరువు మండలంగా ప్రకటించినప్పటికీ రైతాంగాన్ని ఆదుకునేందుకు పటిష్టమైన కార్యచరణ రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కావున మండల ప్రజల సమస్యల పరిష్కారం పట్ల తక్షణమే చర్యలు చేపట్టాలని జెసిని కోరారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జెసి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సీనియర్ నాయకులు గుడిమిరాళ్ల తిమ్మప్ప,భక్తతుకారాం, నరసింహులు,సుల్తాన్,మహేశ్వరప్ప,హనుమంతు,శ్రీనివాసులు,రామాంజనేయులు,విద్యార్థి,యువజన సంఘాల నాయకులు తదితరులున్నారు.

## 2024ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి రావడం ఖాయం

**హొళగుంద,నవంబరు 3,ప్రభాతవార్త :** రానున్న 2024ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా,ఆలూరు నియోజకవర్గంలో కోట్ల సుజాతమ్మ ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ తుంబళం గాదిలింగ,రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ఆదాంలు అన్నారు. ఆలూరు టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు శుక్రవారం హొళగుందలో బూత్.నం. 39,40 ఈబిసి కాలనీలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ మరియు బాబుతో మేముసైతం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగేళ్లలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసం,ధరల పెరుగుదల తదితర అంశాలను ప్రజలకు వివరించినట్లు తెలిపారు. టిడిపి మినీ మేనిఫెస్టో అంశంపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెదేపా విజయమే లక్ష్యంగా ప్రతిఒక్క టిడిపి కార్యకర్త పనిచేయాలని సూచించారు. వైసిపి ప్రభుత్వంలో అన్యాయాలు,అరాచకాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి తాలుక కార్యదర్శి హనుమంతు,బషీర్,యువ నాయకుడు టిఎన్ఎస్ఎఫ్ మల్లి,తిక్కస్వామి, మోయిన్,తిప్పన్న,తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నే ఎందుకు కావాలంటే కిట్ల పంపిణి



**నందికొట్కూరు,నవంబర్ 3,ప్ర భాతవార్త:** మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో మండల పరిషత్ అధ్యక్షులు మురళీకృష్ణారెడ్డి, మండల వైకాపా మండల అధ్యక్షుడు సర్పంచ్ రవియాదవ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంకు సంభంధించిన కిట్లను పంపిణి చేశారు. త్వరలో జరిగే కార్యక్రమం గురించి సమక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, మండల జేసిఎస్ కన్వీనర్ ఓంకార్‌రెడ్డి, నాయకులు పబ్బతిరవి, బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ సురేష్‌యాదవ్, సచివాలయ కన్వీనర్స్, గృహసారథులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తులు కాపాడేది ఎవరు..!?

**(తరువాయి)** వినపడి వినపడనట్లుగా వెళ్లిపోతున్నారని కేవలం ఓట్ల కోసం మాత్రమే పేదప్రజలను వాడుకుని గెలిచిన తర్వాత అధికార,ప్రతిపక్ష నాయకులను కలుపుకుని ఎవరికి కావాల్సినంత వారు దోచుకుంటున్నారని పట్టణ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇలా రెండు పార్టీలు,అధికారులు ఏకమైతే సామాన్య పేదప్రజలకు న్యాయం జరిగేది ఎప్పుడని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు,జిల్లా సంబంధిత అధికారులు పార్వతి కొండ కబ్జా చేసిన వారిపై ఉక్కుపాదం మోపి సెంటు స్థలం ఇల్లు లేని పేదప్రజలకు ఇవ్వాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. ఈ విషయమై తహశీల్దార్‌ను వివరణ కోరగా పార్వతి కొండపై ఎలాంటి పట్టాలు లేవని విచారణ చేపడతామన్నారు.

# సిబెళగల్ ఎస్ఐగా మన్మత్ విజయ్



**సిబెళగల్, నవంబర్3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిబెళగల్ ఎస్ఐగా జె. మన్మత్ విజయ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పీరయ్యను గుడూరుకు ఉన్నతాధికారులు బదిలీ చేశారు. అలాగే కర్నూలు క్రైంబ్రాంచ్ ఎస్ఐగా పనిచేస్తున్న మన్మత్ విజయ్‌ను సిబెళగల్ మండల ఎస్ఐగా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేయడంతో శుక్రవారం ఆయన స్టేషన్‌లో ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన మన్మత్ విజయ్ మాట్లాడుతూ మండలంలో ప్రజలు స్వేచ్ఛగా తమ కార్యకలాపాలు కొనసాగించుకునేందుకు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం చట్టపరిధిలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధులు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారి సమచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# వేగవంతంగా అత్యంత ప్రాధాన్యత రహదారుల నిర్మాణం

–ఈఈ రాంమోహన్



**బండిఆత్మకూరు, నవంబరు 3, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో రూ.17 కోట్లతో అత్యంత ప్రాధాన్యత గల రహదారులు నిర్మాణం చేపడుతున్నామని పంచాయితీరాజ్ ఈఈ రాంమోహన్ తెలిపారు. శుక్రవారం మండలంలోని లింగాపురం, నారాయణపురం మధ్య జరుగుతున్న బిటిరోడ్డు పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఈఈ రాంమోహన్ మాట్లాడుతూ అత్యంత ప్రాధాన్య రహదారుల నిర్మాణంలో భాగంగా బండిఆత్మకూరు మండలంలోని నంద్యాల–ఆత్మకూరు ప్రధాన రహదారి నుంచి పరమటూరు మీదుగా నంద్యాల–పెసరవాయి రహదారి వరకు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. రహదారి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే పెసరవాయి నుంచి రేగడగుడూరు వరకు వండ్ల రామాపురం నుంచి కొట్టాల చెరువు, ముస్టిపల్లె నుంచి పెద్ద అనంతపురం, గాజులపల్లె నుంచి బస్సాపురం వరకు అత్యంత ప్రాధాన్యత గల రహదారులుగా గుర్తించి రోడ్డు నిర్మాణం కోసం చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం నంద్యాల జిల్లావ్యాప్తంగా ప్రాధాన్యత భవన నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. వీటిలో గ్రామ సచివాలయాలు 361 గాను, 236 సచివాలయాల నిర్మాణం పూర్తి అయ్యాయని మిగిలిన వాటిలో ఈనెల 5 నాటికి 29 భవనాలు పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. 168 విలేజ్ హెల్త్‌క్లినిక్‌లకు గాను 72 పూర్తి అయ్యాయని మిగిలినవి ఈనెల 5 నాటికి పూర్తి అవుతాయన్నారు. 282 అర్‌బికేలకు గాను 155 అర్‌బికేలు పూర్తి అయ్యాయని ఈనెల 5 నాటికి 33 పూర్తి అవుతాయన్నారు. అంతేకాకుండా వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న అత్యంత ప్రాధాన్య కార్యాలయాలు నిర్మాణాలు పూర్తిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. ఈయన వెంట డిఈ వెంకటరెడ్డి, ఎఈ వెంకటయ్యలతో పాటు కాంట్రాక్టరు చక్రపాణిలు ఉన్నారు. ఈకార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంటు ప్రశాంత్, మీసాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో రాక్షస పాలన...
# సైకో పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారు



**నంద్యాల హాస్పటల్, నవంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాక్షస పాలన, సైకో పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మద్దికెర కైలాష్ అరోపించారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బెయిల్‌పై రావడంతో అంబరాన్నింటిన సంబరాలు చేసుకున్నార న్నారు. ఏపీలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోపన్‌రెడ్డి రాక్షస పాలన, సైకో పాలనతో ప్రజలు విసుగు చెందారని అరోపించారు. హిట్లర్ పాలన కంటే దుర్మార్గమైన పాలన ప్రజలు చుస్తున్నారని పేర్కొన్నారు. నిజం గెలిచింది. న్యాయం గెలిచిందన్నారు. ఏ తప్పుచేయకున్నా అ క్రమ కేసులు పెట్టి 53 రోజులు జైల్లో పెట్టడం దారుణమన్నారు. ఏనాడు బయటకు రాని నారా భువనేశ్వరీ, నారా బ్రహ్మణి బయటకు వచ్చారన్నారు. ముందు తరాల కోసం 2020 విజన్‌ను ఎగతాళి చేసిన వైసీపీ ప్రభుత్వం విజన్ తెలిసే విధంగా ఐటి కుటుంబాలు చూపించాయన్నారు. వైసీపీ పాలనలో దళితులను చంపి డోర్ డెలివరీ చేసిన దళితులను అనేక మందిని చంపి తుగ్లక్‌రెడ్డికి దళితులు తగిన విధంగా బుద్ధిచెప్పితీరాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# హాలో బిసి ఛలో వైజాగ్...

–బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్



**కర్నూలు నూ ్యసిటి, నవంబరు 3, ప్రభాతవార్త:** జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా సంక్షేమ సంఘం భవనం నందు జాతీయ బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ వై నాగేశ్వర్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాంబాబు రాష్ట్ర నాయకులు విజయ, జిల్లా నాయకులు ఓబులేసు తదితరులు పాల్గొన్న సమావేశంలో వై నాగేశ్వర్‌యాదవ్ మాట్లాడుతూ వైజాగ్‌లోని ద్వారక నగర్ పబ్లిక్ లైబ్రరీ హాల్ నందు ఈనెల 5వ తేదిన జరగబోయే జాతీయ కార్యవర్గ సమావేశంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం నాయకులు పాల్గొని హాలో బిసి ఛలో వైజాగ్ అను కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా బిసి డిమాండ్ల సాధనకై త్వరలో ధర్నా చేపడుతున్నాం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బిసిలపై బిసి సమస్యలపై ధర్నా కార్యక్రమం త్వరలో ఏర్పాటు చేయబోతున్నాం, ఎమ్మెల్యే, ఎంపీ సీట్లలో బిసి జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని రాజకీయ పార్టీలపై ఒత్తిడి తెచ్చి బిసిలకు రాజ్యాధికారంలో భాగం కావాలని, కేంద్ర ప్రభుత్వస్థాయిలో ప్రత్యేక బిసి మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి లక్షకోట్ల బిసి ఆర్థికాభివృద్ధికి బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జాతీయస్థాయి నుండి గ్రామ స్థాయి వరకు బిసి సంక్షేమ సంఘం నిర్మాణ సభ్యత్వాలు నమోదు చేయాలి. బిసిల సమస్యలపై అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నా దీక్షలు చేపట్టి బిసిల సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# మండల మహిళా సమాఖ్యను సందర్శించిన డిఆర్‌డిఏ పిడి



**పత్తికొండ, నవంబరు 3, ప్రభాతవార్త :** పట్టణంలోని మండల మహిళా సమాఖ్యను డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ సలీంభాషా సందర్శించారు. శుక్రవారం మండల మహిళా సమాఖ్య భవనంలో సిసిల రివ్యూ సమావేశానికి హాజరైన పిడి సలీంభాషాకు విఓఏ మండల అధ్యక్షులు బ్రహ్మయ్య శాలువా, పూలమాలతో సత్కరించి సన్మానించారు. మండల అధ్యక్షులు బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పిడి సలీంభాషా మాట్లాడుతూ ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. రివ్యూ మీటింగ్‌లో ఇంచార్జ్ ఏపిఎం సర్వేశ్వర్, లీగల్ కోఆర్డినేటర్ ఆస్పరి విష్ణు, స్త్రీనిధి మేనేజర్ అబ్దుల్ రజాక్, సిసిలు మహమ్మద్, శేషప్ప, శ్రీనివాసులు, అకౌంటెంట్, అన్ని గ్రామాల విఓఏలు రామాంజనేయులు, నరసన్న తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ భీమా తక్షణ సహాయం



**ప్యాపిలి నవంబరు3(ప్రభాతవార ్త):** మండల పరిధిలోని కలచట్ల గ్రామానికి చెందిన పూల తిరుపాలు భార్య పూల చిన్నపుల్లమ్మ(43) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలి కుటుంబానికి వైఎస్ఆర్ భీమా కింద తక్షణ సహాయంగా పదివేల రూపాయలను గ్రామ వైకాపా నాయకులు నాగరాజు, బి. రామ్మూర్తి, ఎం. జయరామయ్య, జి. బాలాంజి, వెల్ఫేర్ అసిస్టెంట్ ఉషారాణిలు అందించారు. ఈ సందర్బంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్ భీమా పథకం మృతుల కుటుంబాలకు అసరాగా నిలుస్తుందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం వైఎస్ఆర్ భీమా పథకాన్ని అందించి అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# మదర్‌మోడల్ స్కూల్‌లో అచ్యువ్‌మెంట్ పరీక్ష



**అవుకు, నవంబర్3, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని మదర్‌మోడల్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ శుక్రవారం స్టేట్ ఎడ్యుకేషనల్ అచ్యువ్‌మెంట్ సర్వే పరీక్షను నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులు తెలిపారు. ఈ సర్వేలో 3,6,9 తరగతులకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారని పాఠశాలలో సర్వేను పకడ్బందీగా నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు. ఈ పరీక్షను ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు.

# మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి



**ఆలూరు, నవంబరు 3, ప్రభాతవార్త :** ఈ నెల 11న జరిగే హాలో మాదిగ–చలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ మాదిగ అన్నారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రతి గడపకు వెళ్లి చలో మాదిగ విశ్వరూప మహాసభ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి ఇంటికి తాళం వేసి అందరు పాల్గొని హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆలూరు మండల అధ్యక్షులు చంద్రశేఖర్, గుళ్లెం ఎంపిటిసి మల్లీ, జనార్థన్, ఎమ్మార్పీఎస్ యువసేన నాయకులు ఏమి, ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

# నాటుసారా పట్టివేత...

**గడివేముల, నవంబర్03, ప్రభాతవార్త ;** మండలంలోని మంచాలకట్ట గ్రామానికి చెందిన జింక రవితేజ అనే వ్యక్తి వద్ద 10 లీటర్ల నాటుసారాయిని కలిగి ఉండగా అరెస్టు చేసినట్లు ఎస్ఐ బి.టి. వెంకటసుబ్బయ్య శుక్రవారం విలేకరులకు తెలిపారు. సదరు వ్యక్తి వద్ద నుంచి నాటుసారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..!



**హొళగుంద, నవంబరు 3, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వైసిపి మండల కన్వినర్ షఫీవుల్లా, ఎంపిపి తనయుడు ఈసాలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన హొళగుందలో స్థానిక ఈబిసి కాలనీ, అయోధ్యనగర్‌లో సిసిరోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టడంతో ఒక్కొక్క సచివాలయానికి రూ.20లక్షలు చొప్పున మంజూరయ్యాయన్నారు. అందులో భాగంగా సచివాలయం–2కు రూ.20లక్షలు మంజూరు కావడంతో రూ.5లక్షలు ఈబిసి కాలనీలో సిసి రోడ్డు, మరో రూ.15లక్షలతో అయోధ్యనగర్‌లో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలియజేశారు. అలాగే సచివాలయం–1,3,4లలో త్వరలోనే సిసిరోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, సోదరులు వైసిపి ఆలూరు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు సహకారంతో మండలంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. సిసిరోడ్ల నిర్మాణం చేపట్టడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి కాలనీవాసులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి హనుమప్ప, ఎంపిటిసి మల్లయ్య, వైసిపి నాయకులు నిసార్ అహ్మద్, సైఫుల్లా, ఇర్ఫాన్ భాషా, నాయకులు, కార్యకర్తలు పాల్గొనా న్నరు.

# ఓటర్ల జాబితాలో తప్పొప్పులు పరిశీలించుకోండి

**పత్తికొండ, నవంబర్3, ప్రభాతవార్త:** పత్తికొండ మండలంలో ఓటర్ల జాబితాలో తప్పొప్పులు ఉంటే సరిచూసుకోవాలని తహసీల్దార్ విష్ణుప్రసాద్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి బూత్‌లో ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, మరణించిన వారి పేర్ల తొలగింపు తదితర వాటి కోసం పోలింగ్ బూత్ కేంద్రాల వద్ద బీఎల్‌వో అధికారుల దగ్గర మీ ఓటర్ల జాబితా స్పెషల్ క్యాంప్‌లు ఏర్పాటుచేస్తామన్నారు. అలాగే అర్హత ఉన్న వారు ఓటు హక్కు కోసం, పేర్లు మార్పు, అడ్రస్ మార్పు, మరణించిన వారి పేర్ల తొలగింపుకు ఫారం–6, ఫారం–7, ఫారం–8లను దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# శభాష్ వాలంటీర్



**తుగ్గలి, నవంబరు 3, ప్రభాతవార్త :** గ్రామ వాలంటీర్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. విధి నిర్వహణలో సేవా దృక్పథంతో వ్యవహరిస్తూ కొంతమంది వాలంటీర్లు శభాష్ అనిపించుకుంటున్నారు. ఈ క్రమంలోనే మండల కేంద్రమైన తుగ్గలి గ్రామానికి చెందిన వృద్ధురాలు ఈరమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో భాదపడుతూ వైఎస్సార్ కడప జిల్లా ఎర్రగుంట్ల మండలంలోని తన కుమారుల వద్ద ఉంటుంది ఈ విషయం తెలుసుకున్న స్థానిక గ్రామ వాలంటీర్ క్రాంతికుమార్ తను అక్కడికి చేరుకుని పింఛన్ సొమ్మును అందచేశాడు. దీంతో వాలంటీర్ క్రాంతికుమార్‌ని గ్రామనాయకులు, గ్రామస్తులు అభినందించారు.

# నెహ్రూనగర్‌లో శ్రీషిరిడిసాయిబాబా గుడి, విగ్రహప్రతిష్ఠ పూజకార్యక్రమం



**పగిడ్యాల, నవంబరు 3, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం నెహ్రూనగర్ గ్రామశివారులో నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీషిరిడి సాయిబాబా గుడి, ప్రతిష్ఠ, నవగ్రహాల ప్రతిష్ఠకార్యక్రమాలలోభాగంగా శుక్రవారం పురోహితుల ఆధ్వర్యంలో ప్రత్యేకపూజ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఉదయం 8గంటలకు ఆవాహిత దేవతా పూజలు, దేవతామూర్తులకువిశేష మహాస్నపనము, అవివాహిత దేవతాహోమాలు, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం4గంటలకు ఆవాహిత దేవతా పూజలు, ధాన్యసహితఫల, పుష్ప, శయ్యాదివాసములు, మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టుసభ్యులు బోయసాయి విజయ, లోకానందరెడ్డి, పి. లోకేశ్వరెడ్డి, ఎం. వెంకటశివారెడ్డి, పి. శివుడు, జి. లక్ష్మన్న, జె. లక్ష్మినారాయణ, సి. మహేశ్వరెడ్డి, ఎం. వేణుగోపాల్, వి. రామిరెడ్డి, గ్రామస్తులు శ్రీనాథ్‌రెడ్డి, భాస్కరెడ్డి, బండారు మోహన్, ఎం. వెంకటేశ్వర్లు, కె. బ్రహ్మనందరెడ్డి, సాయిప్రసాద్, విశ్రాంత హెడ్‌కానిస్టేబుల్ సాయిబాబా మహిళలు, పిన్నలు పెద్దలు కులమతాలకు అతీతంగా అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేధింపులకు గురి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి



**ఆదోనిలీగల్, నవంబర్03, ప్రభాతవార్త ;** ఆదోని డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సభ్యుడు ఎ. రవిపై డిపో మేనేజర్, ఎస్టఈఐ వేధింపులకు గురిచేశారని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కర్నూలు, నంద్యాల ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం డీయస్పీ కార్యాలయ సిబ్బందికి కూడా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రెండు జిల్లాల ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మాధవరం బాలసుందరం మాట్లాడుతూ అక్రమంగా కండక్టర్ ఎ. రవిని వేధింపులకు గురి చేసి ఆదోని డిపో నుంచి పత్తికొండ డిపోకు బదిలీ చేయడం దారుణమన్నారు. దీనిపై విచారణ చేపటి బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి. రాజ్యలక్ష్మి, కర్నూలు జిల్లా అసోసియేషన్ కార్యదర్శి పి.వి. కుమార్, నంద్యాల జిల్లా కార్యదర్శి వి. శీలయ్య, ఆదోని ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు అంజి, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గద్దెరాళ్ల ఆలయ పున:నిర్మాణంకు శంకుస్థాపన



**దేవనకొండ, నవంబరు 3, ప్రభాతవార్త :** మండలంలోని పల్లెదొడ్డి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రసిద్ధి చెందిన గద్దెరాళ్ల మారెమ్మ దేవాలయ పున:నిర్మాణానికి ప్రాకార గోడ అభివృద్ధి పనుల శంకుస్థాపన పనులను శుక్రవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనుల కోసం దేవాదాయ శాఖ శ్రేయ నిధి నుండి, దాతల సహకారంతో మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ రూ. 1కోటి17లక్షలతో ఆలయ అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ రంగస్వామి, ఎంపిటిసి తిమ్మప్ప, ఎంపిపి భర్త లుముంబా, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, వైసిపి నాయకులు ప్రభాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, పల్లెదొడ్డిచంద్ర, మండల జెసిఎస్ కన్వీనర్ రాజారెడ్డి, రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి తులసి మోహిని, గ్రామ పెద్దలు సూరన్న, తిమ్మప్ప, రామకృష్ణ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ



**కర్నూలు రూరల్, నవంబరు 3, ప్రభాతవార్త** మండలంలోని బూత్ లెవెల్ ఆఫీసర్లకు శుక్రవారం నగరంలోని మండల ప్రజా పరిషత్ భవనంలో ఆర్డీఓ హరి ప్రసాద్, కర్నూలు రూరల్ తహశీల్దార్ శివరాముడు, ఎలక్షన్ డిటి ప్రవీణ్, ఏఎస్ఓ శివన్నల ఆధ్వర్యంలో బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఎస్ఎస్ఆర్–2024లో భాగంగా ప్రచురితమైన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ఎలా పరిశీలించాలి, ఎన్నికల స్పెషల్ క్యాంపెయిన్ ఈ నెల 4,5వ తేదీల్లో ఎలా నిర్వహించాలి అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. అలాగే తహశీల్దార్ కార్యాలయం నందు శుక్రవారం అన్ని రాజకీయ పార్టీ నేతలతో ఆర్డీఓ హరిప్రసాద్, తహశీల్దార్ శివరాముడులు వారితో సమావేశమై కొత్త ఓటరు దరఖాస్తు చేసుకునేందుకు, డెత్ ఓటరు కార్డులను తీసివేయుట, ఒకవేళ ఏవైన ఓటరు కార్డులో సవరణలు ఉంటే వాటిని సవరణలు చేసుకోవడం, అడ్రస్, ప్రాంతాలు, చిరునామాలు మార్చుకోవటం, గుర్తించబడిన పోలింగ్ కేంద్రాల్లో ఏవైన సమస్యలుంటే ఆ అంశాలపైన కూడా వారు ఈ సమావేశంలో చర్చించుకున్నారు.

# ఆయకట్టు రైతులను ఆదరించండి..

:–సాగునీటిని పొలాలకు అందేలా చర్యలు తీసుకోండి..

:–వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు మురళీమోహన్‌రెడ్డి..



**కోసిగి, నవంబరు 3, ప్రభాతవార్త :** ఖరీఫ్ చివరి దశలో పంటలు కోత వచ్చే సమయంలో ఆయకట్టు రైతులను ఆదుకుని వారి పొలాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు మురళీమోహన్‌రెడ్డి నీటిపారుదల అధికారులను కోరారు.. మండలంలోని ఆయకట్టు రైతులకు సంబందించి ఎల్ఎల్‌సీ కాలువ ద్వారా రావాల్సిన నీటి వాట గురించి మురళీమోహన్‌రెడ్డి నీటిపారుదల శాఖ ఇంజనీరు రాజేష్‌ను కోరారు..ఎల్ఎల్‌సీ కాలువలో ప్రభుత ్వం ఆదేశించిన ప్రకారం వారబందిలో భాగంగా తమ పొలాలకు సరిగా నీరు అందడం లేదని రైతులు కోరిక మేరకు మురళీమోహన్‌రెడ్డి ఎల్ఎల్‌సీ కార్యాలయంలో ఇంజనీరు రాజేష్‌తో కలసి చర్చించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 6ఎల్, 7ఎల్, 8ఎల్, 9ఎల్ కాలువల ద్వారా సాగునీరు పారాల్సి ఉండగా అందులో కొన్ని కాలువలకు నీరు పారకపోవడంతో పంటలకు నీరు అందడం లేదని దీంతో పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయని కావున వారబందిలో భాగంగా మరో రెండు రోజులు నీటి సరఫరాను కొనసాగించాలని కోరారు..కాగా మండలంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 3,750 ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉండగా ప్రస్తుతం 1,235 ఎకరాలకు మాత్రం అందుతుండడంతో మిగతా రైతులు ఇబ్బందు పడుతున్నారని మురళీమోహన్‌రెడ్డి ఇంజనీరు దృష్టికి తీసుకొచ్చారు.. ఇందుకు ఎల్ఎల్‌సీ ఏఈ రాజేష్ మాట్లాడుతూ కోసిగి మండలానికి వారబందిలో రావాల్సిన నీటివాటకు సంబందించి మరో రెండు రోజుల పాటు సరఫరా జరిగేలా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి నీటి సరఫరాను కొనసాగేలా చూస్తానన్నారు.. ముఖ్యంగా రైతులు ఈ ఖరీఫ్ చివరి దశలో అరతడి పంటలు మాత్రమే వేసుకోవాలని, ముఖ్యంగా నీటి సౌలభ్యత ఉన్న చోట చిరుదాన్యాలను వేసుకోవాలని రైతులను కోరారు.. ఈ సమావేశంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, సింగల్‌విండో అధ్యక్షులు నాడిగేని నరసింహులు, చూడి బసిరెడ్డి, వివిధ గ్రామాల రైతులు, పాల్గొన్నారు..

# 4,5తేదీల్లో స్పెషల్ క్యాంపైన్లు

**ఆదోని రూరల్, నవంబరు 3, ప్రభాతవార్త :** రాష్ట్ర ఎన్నికల కమీషన్ మరియు జిల్లా అధికారి, కర్నూలు వారి ఆదేశాల మేరకు ఈ నెల 4,5వ తేదీల్లో(శని, ఆదివారాలు) స్పెషల్ క్యాంపైన్లు నిర్వహించబడునని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్యాంపైన్ల నందు ఓటర్లు తమ తమ ఓటు వివరాలు తెలుసుకుని ఏవైన మార్పులు చేసుకోవాలన్నారు. కొత్త ఓటు దరఖాస్తు చేసుకునే వారు సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్ల వద్ద ఉన్నటువంటి ఫారం–6,7,8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ నందు బూత్‌లెవెల్ ఆఫీసర్లు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. కావున ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# చంద్రబాబుకు ఓటు వేసి గెలిపించుకుందాం



**కౌతాళంరూరల్, నవంబర్03, ప్రభాతవార్త ;** వచ్చే 2024 ఎన్నికల్లో టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబునాయుడికి ఓటు వేసి గెలిపించుకుందామని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి క్లస్టర్–3 ఇన్‌చార్జి అల్లూరి వెంకటపతి పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని ఎరిగేరి, తోవి, బదినేహాల్ గ్రామాల్లో శుక్రవారం బాబు ష్యూరిటీ–భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్పతో కలిసి టీడీపీ పార్టీ అధిష్టానం విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అధికార వైసీపీ పార్టీ చేస్తున్న అక్రమాలు, దందాలను ప్రజలకు వివరించారు. సామాన్య ప్రజలు వైసీపీ ప్రభుత్వ హయాంలో బతకలేక పోతున్నారన్నారు. దాడులు, అక్రమ కేసులు బనాయించి జైలుపాలు చేస్తున్నారని అధిపార్టీపై విరుచుకుపడ్డారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఇంటికి సాగనంపాలన్నారు. చంద్రన్న రాజ్యాన్ని ప్రజలు కోరుకుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడికి ఓటు వేసి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఎరిగేరి బసవరాజు, యూనిట్ ఇన్‌చార్జి సీహెచ్ రమేష్, స్వామి, తోవిశంకర్, సోమనాథ్, గణేష్, బూత్ ఇన్‌చార్జిలు రమేష్, వీరేష్, ఈరన్న, రంగస్వామి, భీమేష్, సీఎం రమేష్, ఐఈడీపీ నాయకులు మంజునాథ్, ఎరిగేరి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవామూర్తులకు అవార్డులతో సత్కారం

:– రాజ్‌కుమార్ స్వచ్ఛంధ సంస్థ అధినేత బి రత్నకుమారి



**కర్నూలు రూరల్, నవంబరు 3, ప్రభాతవార్త :** రెండు తెలుగు రాష్ట్రాల్లో సేవామూర్తులకు అవార్డులతో సత్కరిస్తామని రాజ్‌కుమార్ స్వచ్ఛంధ సంస్థ అధినేత బి రత్నకుమారి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రంగంలో నిత్యం అనేకమంది నిస్వార్థమైన సేవలు అందిస్తున్నారని అలాంటి వారిని గుర్తించి వారిని అవార్డులతో సత్కరించనున్నట్లు తెలిపారు. మాజీ రాష్ట్రపతి ఏరో స్పెస్ సైంటిస్ట్ డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం 92వ జయంతిని పురస్కరించుకుని నవంబరు 20న కర్నూలు నగరంలోని ఎస్‌వి కాంప్లెక్స్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. నాటకరంగం, రచయితలు, డైరెక్టర్స్, డాక్టర్స్, విద్య, వైద్య, న్యాయవాద, సాంస్కృతిక, సంగీత, నృత్య, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల వారిని ఆహ్వానిస్తున్నామని బి రత్నకుమారి తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు మీ ఫోటోతో పాటు పూర్తి వివరాలతో ఈ నెల 10వ తేదీలోపు 7569425354కు వాట్సప్ చేసి దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

# జాతీయ స్థాయి క్రీడా పోటీలకు శ్లోక విద్యార్థులు



**నందికొట్కూరు, నవంబరు 3, ప్రభాతవార్త:** గత నెల 25 నుండి 29వరకు తేదీ వరకు నెల్లూరులో నిర్వహించిన సిబిఎస్ఇ సౌత్‌జోన్ క్రీడా పోటీలలో నందికొట్కూరులోని శ్లోక సిబిఎస్ఇ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లుగా పాఠశాల చైర్మన్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం 800 మీటర్లు రన్నింగ్‌లో షేక్ మహమ్మద్, షాట్‌పుట్‌లో ముదాస్సిర్ అత్యుతమ ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయికి కావడంతో వీరు ఈ నెల 5,6,7 తేదీలలో చత్తీస్‌ఘడ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. క్రీడాకారులను కరస్పాండెంట్ డా. శ్రీనువాసరెడ్డి, డైరెక్టర్స్ కవిత, శ్రీదేవిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు రవూఫ్, జానీ అభినంధించారు.

